## 'కూరాకుల'కు ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శ



కూరాకుల నాగభూషణాన్ని పరామర్శిస్తున్న తాతా మధు

ఖమ్మం, ఏప్రిల్ 15: ఇటీవల ఓ ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణాన్ని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ పరామర్శించారు. ఖమ్మంలోని నాగభూషణం స్వగృహానికి మంగళవారం వెళ్లిన తాతా మధు.. ప్రమాదం వివరాలను, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆనాటి కారు ప్రమాదంలో నాగభూషణానికి, ఆయన సతీమణికి అయిన గాయాలపై ఆరా తీశారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, స్థానిక కార్పొరేటర్ కూరాకుల వలరాజు, నాయకులు మీగడ శ్రీనివాస్‌యాదవ్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మట్టా



సీఎంకు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే రాగామయి

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 15: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ దంపతులు మంగళవారం కలిశారు. మండలంలోని కిష్టారం గ్రామంలోని సైలోబంకర్ సమస్యలు, డీఎంఎఫ్‌టీ నిధుల గురించి సీఎంకు వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

## 'తీగల వంతెన నిర్వాసితులకు న్యాయం చేయాలి'



అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మం, ఏప్రిల్ 15: ఖమ్మంలో మున్నేరుకు ఇరువైపులా ప్రభుత్వం చేపట్టిన రిటైనింగ్‌వాల్ నిర్వాసితులకు, తీగల వంతెన నిర్వాసితులకు తగిన న్యాయం చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఆయా నిర్వాసితులతో కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మంగళవారం చర్చలు జరిపిన అనంతరం సీపీఎం నాయకులు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. నిర్వాసితులకు న్యాయం తగిన న్యాయం చేయడంలో అధికారులు ఒక తీరుగా, మంత్రులు మరో తీరుగా వ్యవహరిస్తున్నారు అన్నారు. పార్టీ నాయకులు కల్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, భూక్యా శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, ఖాసీం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌షాపులను తనిఖీ చేసిన తహసీల్దార్

మధిర, ఏప్రిల్ 15: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 7వ షాపు నెంబర్‌లో ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యాన్ని తహసీల్దార్ రాచబంటి రాంబాబు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్‌షాపుకు సరఫరా అయిన బియ్యం, రేషన్ కార్డుదారులకు పంపిణీ చేసిన బియ్యం వివరాలను డీలర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేసిందని, ప్రతి లబ్ధిదారుడు బియ్యాన్ని తప్పనిసరిగా తీసుకెళ్లాలన్నారు.

## నేడు బిరుదురాజు శత జయంతి సమాలోచన

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 15: తెలు గు సాహిత్యం, విజ్ఞాన రంగాల్లో విశేషమైన కృషిచేసిన బిరుదురాజు రామరా జు శత జయంతి సందర్భంగా తె లంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం సాహిత్య సమాలోచనను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకీరుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదరి డాక్టర్ నామోజు బాలాచారి, ఆచార్య బన్న అయిల య్య, డాక్టర్ గన్నమరాజు గిరిజా మ నోహర్‌బాబు, కవి యాకూబ్, డాక్టర్ బీ.రాములు వారి పరిశోధన పత్రాలను సమర్పిస్తారని, ప్రసంగాలు ఉంటాయని వివరించారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తి విక్రయ దస్తావేజు రిజిస్టర్ తనఖా చేయించుకొని **దరిపెల్లి రామక్రిష్ణ**, S/o: రంగయ్య, **వయస్సు:** 37సం||లు, **వృత్తి :** ప్రభుత్వ ఉద్యోగి, **నివాసం:** ఇ.నెం. 1-63, తిరుమలాయపాలెం గ్రామం & మండలం, ఖమ్మం జిల్లా. (I.T.PAN No : BEOPD5621K), Mobile Number : 9538740151 గారికి వ్రాయించి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి:** ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, ఖమ్మం సబ్ జిల్లా, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలం, ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో పాకబండ రెవిన్యూ సర్వే నెం. 83 మిం.లే. ఖాళీ స్థలము ప్లాటు నెం. 61 పార్ట్ గల విస్తీర్ణం : 55.00 చ||గజములు = 45.98 చ||మీటర్లు, కాంపౌండ్ వాల్ : 30-00 Running Feets, **డాక్యుమెంట్ నెం.11825/2023,** గల స్థిరాస్తికు హద్దులు : **తూర్పు :** 80'-0'' అడుగుల వెడల్పు గల మమత హాస్పిటల్‌నకు వెళ్ళు బై-పాస్ రోడ్డు, **పడమర :** ప్లాటు నెం. 73 (VK Aavas Apartment), **ఉత్తరము :** ఈ రోజున Nyalapogula Koteswar & Nyalapogula Rajani గల వారలు క్రయంపొందిన ప్లాటు నెం. 61 పార్ట్. **దక్షిణము :** ఈ రోజున ముప్పారపు ఉపేందర్ రావు గారు క్రయంపొందిన ప్లాటు నెం. 61 పార్ట్.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## పంచాయతీ కార్మికురాలు మృతి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 15: మండలంలోని పెద్దతండా పంచాయతీ కార్మికురాలు షేక్ బుర్హాన్‌బీ మంగళవారం ఖమ్మం నగరంలోని ముస్తాఫానగర్‌లోని స్వగృహంలో గుండెపోటులో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి ముస్తాఫనగర్‌లోని మృతురాలి ఇంటికెళ్లి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళి అర్పించారు. ఆమె అంత్యక్రియల కోసం రూ.10వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. నివాళి అర్పించిన వారిలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**టెలికాలర్స్ కావలెను**

★ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు మంచి వాక్ చాతుర్యం కలిగిన మహిళ టెలికాలర్ కావలెను. జీతం :10,000/- నుండి 20,000/- వరకు ఇవ్వబడును. సంప్ర|| **829752 9999**
KMM

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ ఇస్మాయిల్** S/o. అజ్మతుల్లా, **వయస్సు:** 36సం||లు, **వృత్తి:** వ్యాపారం, నివాసం: ఇ.నెం: 3-292, కల్లూరు గ్రామం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు, సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, కల్లూరు గ్రామ పంచాయితీ, కల్లూరు రెవిన్యూ గ్రామంలో గల పుల్లయ్య బంజర పోవు రోడ్ నందు సర్వే నెం. 1182/ఈ, మింజుమలే విస్తీర్ణం. 242-00 చ||గజములకు సమానమగు 202.31 చ||మీటర్లు, **డాక్యుమెంట్ నెం: 410/2025,** నివేశన స్థలము మరియు దానిలో గల 3-292 (అసెస్మెంట్ నెం.1015) నంబరు గల రేకుల ఇల్లు వైశాల్యం 144-00 చ||అ|| గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర:** దారి, **ఉత్తరము :** షేక్ హుసేన్ గారి స్థలము, **దక్షిణము** : పరిడగుపు కృష్ణ గారి స్థలము.

**పలివెల గణేష్ బాబు**
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# ఖమ్మం-మహబూబాబాద్ రోడ్డుకు 'వనజీవి' పేరు పెట్టాలి

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



రామయ్య సతీమణి, కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎంపీ రవిచంద్ర

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 15: తన జీవితాన్ని మొక్కలు నాటడానికి అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య పేరును ఖమ్మం-మహబూబాద్ జాతీయ రహదారికి రామయ్య మార్గ్‌గా పేరు పెట్టాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని రెడ్డిపల్లిలోని ఇటీవల మృతి చెందిన రామయ్య నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. వద్దిరాజు మాట్లాడుతూ రామయ్య పేరు ఎప్పటికి గుర్తుకు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం నుంచి రెడ్డిపల్లి వరకు 8కిలోమీటర్ల మేర వనజీవి మొక్కలు నాటారని గుర్తు చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఆ చెట్లన్ని కూల్చివేసినందున మళ్లీ తిరిగి వరుసలో మొక్కలు నాటి సంరక్షించి రామయ్యకు నివాళి అర్పించాలన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. వనజీవి చరిత్ర భావితరాలకు తెలిసేలా కర్ణాటక తరహాలో ఇక్కడ కూడా పాఠ్యపుస్తకాలలో ఆయన చరిత్రను ప్రవేశపెట్టాలని రవిచంద్ర కోరారు. జిల్లాలో రామయ్య స్మారకం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## యువత ఉపాధి దిశగా అడుగులు వేయాలి



నేలకొండపల్లిలో కంప్యూటర్ సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్సై సంతోశ్

కూసుమంచి(నేలకొండపల్లి), ఏప్రిల్ 15: చదువుకున్న ప్రతీ ఒక్కరికీ ఉద్యోగాలు రావని, ఉపాధి దిశగా యువత ముందుకు అడుగులు వేయాలని ఎస్సై సంతోష్ యువతీ యువకులను కోరారు. నూతక్కి గంగాధర్ రావు మెమోరియల్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ పొందిన అభ్యర్థులకు ఎస్సై సర్టిఫికెట్లను మంగళవారం అందజేశారు. ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేడు కంప్యూటర్ విద్యకు డిమాండ్ చాలా ఉందని, ప్రతీ విద్యార్థి చదువుతోపాటు కంప్యూటర్ దానిపై పరిజ్ఞానం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సభ్యుడు బసవయ్యబాబు, సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ కన్వీనర్ గెల్లా వెంకటరమణ గుప్త, ఫౌండేషన్ బాధ్యులు శ్రీనివాసరావు, కేవీ.రాంరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కొంగర నారాయణరావు, గుత్తా లక్ష్మీనర్సయ్య, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి పాల్గొన్నారు.

## ఉపాధి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మికసంఘం నాయకులు

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 15: ఆరు వారాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీల బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండలంలోని గంగారంలో ఉపాధి కూలీలు పనులు చేస్తున్న వద్దకు వ్యవసాయ కార్మిక సంఘం బృందం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెళ్లి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల ప్రదేశాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, కనీస వేతన చట్టాన్ని సవరించి వ్యవసాయ కార్మికులకు వర్తింప చేయాలన్నారు. ఉపాధి పనులను పర్యవేక్షించే ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా వేతనాలను చెల్లించడం లేదని, తక్షణమే వారికి చెల్లింపులు జరగాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కాకాని శ్రీనివాసరావు, నల్లంటి జ్యోతి, వెంకటేశ్వరరావు, మరియమ్మ, సత్యం, రాజు, పుష్పావతి పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

వైరాటౌన్, ఏప్రిల్ 15: ఖమ్మం జిల్లాలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో మొక్కజొన్న రాసుల వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. బొంతు రాంబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని లేనిపక్షంలో రైతులను కదిలించి ఉద్యమం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కిలారు శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, అమరనేని వెంకటేశ్వరరావు, వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు, శ్రీరామనేని ప్రసాద్ పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న చావా రవి

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 15: నూతన జాతీయ విద్యా విధానం తీవ్ర నష్టదాయకంగా ఉందని, దానిని రద్దు చేసే వరకు అవిశ్రాంతంగా ఉద్యమించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చావా రవి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పిల్లలందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. తొలుత ఇటీవల మృతిచెందిన హసావత్ కిరణ్మయికు యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పథకం ద్వారా రూ.6 లక్షలు చెక్కును భర్త రాంబాబు కుటుంబానికి అందజేశారు. ఆర్.రమేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర బాధ్యులు జీవీ.నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి బుర్రి రాజు, జిల్లా కార్యదర్శులు డీ.ఉమామహేశ్వరరెడ్డి, వీవీ.రామారావు, కే.నిర్మలకుమారి, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, దమ్మపేట మండల బాధ్యులు చెరుకు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, చంద్రశేకర్, ఈశ్వరాచారి, హనుమంతు, కొప్పుల శ్రీనివాసరావు, ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడీసీపీ వెంకట్రావ్‌కు తృతీయ బహుమతి



తృతీయ బహుమతి అందుకుంటున్న ఏడీసీపీ

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 15: ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో అడిషనల్ డీసీపీ, తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఘంటా వెంకట్రావ్ తృతీయ బహుమతి సాధించారు. కేరళలోని కోచి పట్టణంలో ఈ నెల 11 నుంచి 15వరకు 50 ప్లస్ విభాగంలో జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆయన.. బ్రాంజ్ మెడల్ గెల్చుకుని సత్తా చాటారు. ఏడీసీపీకి జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి, ఖమ్మం జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి వీరభద్రం, కార్యదర్శి వీ.చంద్రశేఖర్‌లు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో బంగారు పతకాన్ని సాధించి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఎస్‌జీఎఫ్ఐ నేషనల్‌కు వ్యాహిత



ఇనపనూరి వ్యాహిత (ఫైల్)

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 15: ఖమ్మం శాంతినగర్‌కు చెందిన ఇనపనూరి వ్యాహిత స్కేటింగ్ పోటీల్లో ఎస్‌జీఎఫ్ఐ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఢిల్లీలో ఈ నెల 29 నుంచి మే 5 వరకు జరుగనున్న 68వ జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల విభాగంలో తెలంగాణ తరపున పాల్గొనబోతున్నది. ఖమ్మం సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో 6వ తరగతి చదువుతూ గత 2019 నుంచి స్థానిక పటేల్ స్టేడియంలో సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో తనదైన శైలిలో రాణిస్తోంది. వరుసగా రెండోదఫా జాతీయస్థాయి పోటీల్లో అడుగు పెట్టబోతున్నది. ఈ సందర్భంగా క్రీడాకారిణి వ్యాహిత మాట్లాడుతూ.. జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి మూర్తి, ప్రధాన కోచ్ కే.సురేశ్, తల్లిదండ్రులు విజయ్‌కుమార్, నర్మద, పాఠశాల హెచ్ఎం నక్షత్ర, పీఈటీ ప్రభాకర్ ప్రోత్సాహంతోనే తాను రాణిస్తున్నట్లు పేర్కొన్నది. అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని గెలుపొందడమే తన లక్ష్యమని స్పష్టం చేయడం గమనార్హం.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మధిర, ఏప్రిల్ 15: మండలంలోని వంగవీడు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు మంగళవారం ప్రారంభించారు. మధిర మండల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలూరి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, నాయకులు సూరంశెట్టి కిషోర్, ధారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

వైరాటౌన్, ఏప్రిల్ 15: వైరా మండలంలోని పూసలపాడు గ్రామంలో ఆదివారం రాత్రి వీచిన భారీ గాలులకు, వర్షానికి దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య, వైరా వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. రైతులతో కలిసి నష్టపోయిన పొలాల వెంట తిరిగి పరిశీలించారు. గొల్లపూడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్ పర్యటించి మండలంలో 500 ఎకరాల్లో వరి రైతులు నష్టపోయారని నిర్ధారించినట్లు తెలిపారు. పూసలపాడు సొసైటీ అధ్యక్షుడు గాలి శ్రీనివాసరావు, కడియాల సతీష్, నర్సింహారావు, రాంబాబు, గుండ్ల రాంబాబు, బొల్లినేని రామారావు, బొడ్డు సత్యం, వెంకటేశ్వరరావు, గొల్లపూడి రైతులు, మేడూరి రామారావు, పొలిమెట్ల బోసు, ఏఈవోలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంసూరు, ఏప్రిల్ 15: వేంసూరు సబ్‌స్టేషన్ పరిధిలోని ఎర్రగుంటపాడు, చౌడవరం, వేంసూరు, మర్లపాడు గ్రామాల్లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించాలని కోరారు.

## సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బోనకల్లు, ఏప్రిల్15: ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయన్నపేట గ్రామంలో ఓ లబ్ధిదారుని ఇంట్లో సన్న బియ్యం భోజనాన్ని అధికారులు, నాయకులు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుందన్నారు. ఏఐసీసీ సభ్యుడు పైడిపల్లి కిషోర్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, ఆత్మకమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, తహసీల్దార్ అనిశెట్టి పున్నంచంద్, ఎంపీడీవో రమాదేవి, మధిర సీఐ మధు, ఎస్సై మధుబాబు, మార్కెట్ కమిటీ సభ్యులు, శ్రీనిధి విద్యాసంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, చేబ్రోలు రమాదేవి పాల్గొన్నారు.

## నేడు దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజు

కూసుమంచి, ఏప్రిల్ 15: రాజీవ్ వికాస్ యోజన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వాటిని జిరాక్స్ కాపీలను బుధవారం సాయంత్రంలోగా ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాయంత్రం వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు 4,469 మంది ఉన్నారని, 3,656 మంది దరఖాస్తులు ఇచ్చారని, మిగిలిన 813 మంది దరఖాస్తులను బుధవారం సాయంత్రం వరకు కార్యాలయంలో ఇవ్వాలని లేనట్లయితే వారి దరఖాస్తులు స్వీకరించ బడవని తెలిపారు

## ఎర్రా శ్రీకాంత్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ఎర్రుపాలెం, ఏప్రిల్ 15: సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రా శ్రీకాంత్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య అన్నారు. మంగళవారం ఎర్రుపాలెంలోని రామిశెట్టి పుల్లయ్య భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్‌రావు అధ్యక్షతన ఎర్ర శ్రీకాంత్ సంతాపసభ జరిగింది. తొలుత శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు గమాసు జోగయ్య, నల్లమోతు హనుమంతరావు, దూదిగం బసవయ్య, షేక్ నాగుల్‌మీరా, షేక్ జానీ, సుబ్బారెడ్డిపాల్గొన్నారు.

**ఖమ్మం రూరల్‌లో..**

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 15: నిరంతరం శ్రామికుల, కర్షకుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన యర్రా శ్రీకాంత్ కార్మిక, కర్షక పక్షపాతిగా ముద్రవేసుకున్నాడని సీపీఎం మండల కారదర్శి ఊరడి సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మంగళగూడెం గ్రామంలో మిర్చితోటలో కూలీలతో కలిసి శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు భూక్యా నాగేశ్వరరావు, వడ్లముడి నాగేశ్వరరావు, కొప్పుల ఉపేందర్, మిర్చి కూలీలు పాల్గొన్నారు.

## అల్లినగరంలో బడిబాట

మధిర, ఏప్రిల్ 15: మండలంలోని అల్లీనగరం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు ప్రతి ఇంటికెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం తెల్లమేకల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎం.స్వామి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం, సరుకులు పంపిణీ

కొణిజర్ల, ఏప్రిల్ 15: మండలంలోని పెద్దమునగాల గ్రామంలో మదర్‌థెరిస్సా సేవాసమితి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం లింగాల జీవమ్మ, తలారి భాగ్యమ్మ కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులను ఫాదర్ కిన్నెర రమేష్, అబ్రహాం చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల మృతిచెందిన కందుల ప్రవీణ్ సతీమణి కందుల నందినికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మదర్‌థెరిస్సా సేవాసమితి కమిటీ సభ్యులు, లూర్ధుమాత కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

పెనుబల్లి, ఏప్రిల్ 15: కల్లూరు బస్టాండ్‌లో కండక్టర్ మండూరి జానకీ ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందికి మంగళవారం మజ్జిగను పంపిణీ చేశారు. వడదెబ్బ నుంచి ఉపశమనం పొందేందుకు మజ్జిగను పంపిణీ చేశామన్నారు.

## 'వక్ఫ్'పై వాదనల నేపథ్యంలో ప్రత్యేక 'దువా'



ఖమ్మం మసీదులో ప్రత్యేక దువా చేస్తున్న ముస్లింలు

ఖమ్మం, ఏప్రిల్ 15: వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టులో బుధవారం వాదనలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బాధ్యులు ఖమ్మంలోని పలు మసీదుల్లో మంగళవారం ప్రత్యేక దువా (ప్రార్థన) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం బాధ్యులు ముఫ్తీ జలాలుద్దీన్ , మౌలానా మొహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాస్మీ, మహమ్మద్ ఇలియాస్, మహమ్మద్ రవుఫ్, మౌలానా ఇనాయతుల్లా, మహమ్మద్ సలాం, ఖమర్, చోటే బాబా, రషీద్ అహ్మద్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన టెన్త్ స్పాట్ వాల్యుయేషన్

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 15: ఖమ్మం నగరంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్లో జరుగుతున్న పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ మంగళవారంతో ముగిసింది. సుమారు వెయ్యిమంది సిబ్బంది మూల్యాంకన విధులు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 2,34,456 జవాబుపత్రాలు ఖమ్మానికి రాగా.. వాటన్నింటినీ మూల్యాంకనం చేసినట్లు డీఈవో సోమశేఖర శర్మ తెలిపారు. పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో 'భూ భారతి'

### పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలం

కూసుమంచి(నేలకొండపల్లి), ఏప్రిల్ 15: భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నేలకొండపల్లి మండలం ఎంపికైంది. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూ భారతిని అమలు చేయనుండగా రాష్ట్రంలో నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. నేలకొండపల్లి మండలంలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ గురువారం నుంచి సదస్సులు, అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. కాగా నేలకొండపల్లి మండలంలో జరిగిన ప్రజాపాలన సభల్లో భూసమస్యలపై దరఖాస్తులు వెల్లువెత్తాయి.

## జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మధిర, ఏప్రిల్ 15: అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి, శ్రీరామోజీయోగేష్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మధిరలో టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి సారథిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రైవేటు విద్యాసంస్థలో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. అనంతరం తొలి సభ్యత్వాన్ని జర్నలిస్టు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళీ అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

వైరాటౌన్, ఏప్రిల్ 15: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వైరా మండలం, సోమవరం గ్రామం నందు గల శ్రీకాణిపాకం విగ్నేశ్వర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నందు సిబ్బందికి, యాజమాన్యానికి, వినియోగదారులకు ఎల్‌పిజి గ్యాస్ ద్వారా జరిగే అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపకశాఖ అధికారులు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేలా కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో వైరా అగ్నిమాపక కేంద్ర అధికారి అమరనేని శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

**సత్తుపల్లిలో..**

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 15: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సత్తుపల్లి అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ వై.వెంకటేశ్వరరావు, డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, వీబీవో ఆనంద్, అగ్నిమాపక సిబ్బంది మోషేబాబు, వీరబాబు, బాబురావు, సతీష్, బసవయ్య, రవికాంత్ పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం..

కారేపల్లి, ఏప్రిల్ 5: కారేపల్లి పంచాయతీ కార్యాలయంలో మంగళవారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు గ్రామసభ నిర్వహించారు. డోర్నకల్ నుంచి కొత్తగూడెం రైల్వే రెండో లైన్ పనులను పరిశీలించిన రైల్వేశాఖ డీఆర్‌వో రైతుల భూమి, ఇండ్లు కోల్పోయిన వారికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరిహారం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, జిల్లా, మండల రెవెన్యూ అధికా రులు రాజేశ్వర్, సంపత్‌కుమార్, నర్సింహారావు, శ్రీకాంత్ రెడ్డి, తురక నారాయణ, తోగారు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 15: ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని ముజాహితిపురం పాలేరు వాగు నుంచి ఖమ్మానికి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## వెంకన్నకు దళిత రత్న అవార్డు

కూసుమంచి, ఏప్రిల్ 15: అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ రాష్ట్ర ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని జుర్ఖుల్‌రావుపేట గ్రామానికి చెందిన పడిశాల వెంకన్నకు దళిత రత్న అవార్డును అందజేశారు. కార్యక్రమంలో కమిటీ బాధ్యులు ఇటుక రాజు మాదిగ, వర్కింగ్ వైస్ చైర్మన్ రాంబాబు మాల, జన్ను కనకరాజు, కోరిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 15: జీవన నైపుణాలను మెరుగుపర్చుకొని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత పెసర ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని జల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'నేషనల్ ఎక్స్‌పర్ట్ టాక్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం దారా రాజేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 15: ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో కళావతిబాయ్ అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి రికార్డులు, వార్డులను పరిశీలించారు. వార్డుల్లో ఉన్న రోగులతో మాట్లాడి వైద్యసేవలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. అనంతరం ఆకేరు వరద ముంపు ప్రాంతమైన రాకాసితండాను సందర్శించారు. కార్యక్రమంలో పీవో ఎన్‌సీడీ డాక్టర్ రామారావు. సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపి

కారేపల్లి, ఏప్రిల్ 15: మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయ ఆవరణలో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మంగళవారం దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపి నిర్వహించారు. ఎంఈవో జె.జయరాజు సందర్శించి మాట్లాడారు. శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం గల బాలల తల్లిదండ్రులు ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు రూతమ్మ, పీఈఆర్పీ శైలజ పాల్గొన్నారు.